JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 42 30 మంగళవారం సెప్టెంబర్ 2025 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



శ్రీ మహా శక్తి దేవాలయం లో సద్దుల బతుకమ్మ వేడుకలు



## లోకల్ ఎన్నికల

# నగారా మోగింది

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు నరాగా మోగింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇవాళ ఎన్నికల షెడ్యూల్ను విడుదల చేసింది. హైదరాబాద్లోని ఏసీ గార్డ్స్ నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని మాట్లాడుతూ.. అక్టోబర్ 9న స్థానిక ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. 31 జిల్లాల్లో 565 మండలాల్లో రెండు విడతల్లో 5,749 ఎంపీటీసీ, 656 జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. అదేవిధంగా పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహిస్తామని వెల్లడించారు. స్థానిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియ అక్టోబర్ 9న ప్రారంభమై.. నవంబర్ 9తో ముగుస్తుందని తెలిపారు. ఈ క్షణం నుంచి రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ప్రకటించారు. అక్టోబర్ 23, 27న ఎంపీటీసీ ఎన్నికలు, అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో పంచాయతీ ఎన్నికలను విడతల వారీగా నిర్వహిస్తామని తెలిపారు. నవంబర్ 11న "ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫలితాలు, పంచాయతీ ఎన్నికల రిజల్ పోలింగ్ రోజు సాయంత్రమే వెల్లడిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు.








## జ్ఞానహిత కు జన్మదిన శుభాకాంక్షలు

## మాధవ రెడ్డికి భద్రతను ఇవ్వాలి



తెలంగాణ స్టేట్ రెడ్డి యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రెడ్డిజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టంగారి మాధవరెడ్డి గాకి మద్దతుగా రెడ్డి యూత్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోమటిరెడ్డి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది గత కొన్ని రోజులుగా పలువురు బీసీ సంఘ నాయకులు మా రెడీ జాగృతి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాధవ రెడ్డి గారిని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియా లైవ్ టీవీ చానల్స్ లో బెదిరింపులకు గురిచేస్తూ నీ మీద అటాక్ చేస్తామని బహిరంగంగానే బెదిరిస్తున్నార మాధవ రెడ్డి గారికి మా రెడ్డి యూత్ ఆర్గనైజేషన్ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాము మాధవ రెడ్డి గారికి ఏ చిన్న అటాక్ జరిగిన దానికి దానికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ బాధ్యత వహించాల్సి వస్తుంది కావున గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు మాధవ రెడ్డి గారికి భద్రతను కలిపి ఇవ్వాలని మరియు పోలీస్ శాఖ డీజీపీ వెంటనే ఇలా బెదిరింపులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిచో తెలంగాణలో రెడ్డి వర్సెస్ బీసీగా గ్రూపు తగాదాలు ఏర్పడి కులకర్షణలకు దారి తీసే అవకాశం ఉంది కావున దయచేసి డిజిపి గారు ముఖ్యమంత్రి వెంటనే స్పందించి మాధవ రెడ్డి గారికి భద్రతను కలిపి ఇవ్వాలని మా మా తెలంగాణ స్టేట్ రెడ్డి యూత్ ఆర్గనైజేషన్ తరపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.



# అమెరికాలో ఘనంగా బతుకమ్మ సంబరాలు...



అమెరికా దేశంలోని చార్లెట్ నగరంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చార్లెట్ లోని తెలంగాణ మహిళలందరు సంప్రదాయ దుస్తులతో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బంతి పూలతో పాటు వివిధ రకాల పూలను సేకరించి పెద్ద ఎత్తున బతుకమ్మలను పేర్చారు. మహిళలందరు బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ తెలంగాణ వైభవాన్ని చార్లెట్ నగరంలో చాటారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు దాండియా ఆడుతూ సందడి చేశారు. ఈ వేడుకల్లో గ్లోబల్ తెలంగాణ సంఘం చార్లెట్ అధ్యక్షులు కదారి కృష్ణ రెడ్డి తో పాటు సంఘం భాద్యులు, పెద్ద ఎత్తున తెలంగాణ ప్రాంత మహిళలు, ప్రవాస భారతీయులు పాల్గొన్నారు.








# జనసైన్యం బతుకమ్మతో సెల్ఫీ ఫోటో కాంటెస్ట్

జన



సైన్యం దినపత్రిక ఆధ్వర్యంలో సెప్టెంబరు 21 నుంచి 30 వరకు బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ వద్ద సాంప్రదాయ బద్దకంగా బతుకమ్మతో సెల్ఫీ ఫోటో దిగిన ఫోటోను జన సైన్యం దినపత్రికకు పంపించినట్లయితే జన సైన్యం దినపత్రికలో మీ ఫోటో ప్రచురిస్తాం. అలాగే అందులో నుంచి సాంప్రదాయబద్ధకంగా ఉన్న ఫోటోలకు బహుమతులు ఇస్తాము.. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 10 ప్రత్యేక కన్సోలేషన్ కూడా ఇస్తామని జన సైన్యం దినపత్రిక ఎడిటర్ గుంటపల్లి స్వామి తెలిపారు. మీరు ఫోటోను పంపించవలసిన సెల్ నెంబర్ 9000990660. లేదా 9966638886 పంపించగలరు.



# జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేదలకు ఒరిగేదేమీ లేదు

## పెద్ద నోట్ల రద్దులా విఫల ప్రయోగం అవుతుందా?



యుగెంధర్.
ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు

టంప్ సుంకాల హెచ్చరికలతో కలత చెందిన కేంద్ర ప్రభుత్వం హడావిడిగా జీఎస్టీ శ్లాబులు తగ్గించింది. పెద్ద నోట్లను రద్దు చేయడం, వస్తు సేవల పన్నును ప్రవేశపెట్టడంపై ఏ మాత్రం ఆలోచించకుండా మోడీ ప్రభుత్వం గతంలో తీసుకున్న నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను నష్టపరిచాయి. ఇప్పుడు జీఎస్టీ రేట్లను తగ్గించడం కూడా హడావిడిగా చేపట్టిన అలాంటి అనాలోచిత చర్యే. ఈ నిర్ణయం సంఘటిత రంగానికి, సంపన్నులకు మాత్రమే ప్రయోజనం చేకూరుస్తుంది తప్ప దీని వల్ల అట్టడుగు వర్గాల వారికి ఒరిగేదేమీ ఉండదు. మొత్తంగా చూస్తే ఇది ప్రతికూల ప్రభావాన్నే సూచిస్తుందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు.

న్యూఢిల్లీ : జీఎస్టీ రేట్లను కుదించడాన్ని, ఆ పన్నుకు సంబంధించిన నిబంధనల్లో కొన్ని మార్పులు చేయడాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల స్వాగతిస్తూ ఈ చర్యను 'తదుపరి తరం సంస్కరణ'గా అభివర్ణించారు. దాన్ని 'బచత్ ఉత్సవ్'గా చెప్పుకొచ్చారు. ఆత్మనిర్భరత దిశగా ఇదో అడుగు అని కొనియాడారు. అయితే ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ గురించి ప్రకటించడం, ఆ తర్వాత కొద్ది కాలానికే అంటే సెప్టెంబర్ 3న జీఎస్టీ మండలి దానికి ఆమోదముద్ర వే%యి%డంఔ%ఈ పరిణామాలకు దారితీసిన పరిస్థితులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

పన్ను రేట్ల కుదింపు ఎందుకంటేఔ% భారత్‌పై జరిమానా సుంకాన్ని విధిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లను కుదించింది. అమెరికా విధించిన సుంకాల కారణంగా మన దేశం నుంచి అక్కడికి జరుగుతున్న ఎగుమతుల్లో దాదాపు సగం అంటే రూ.4.4 లక్షల కోట్ల విలువైన ఎగుమతులు ప్రమాదంలో పడతాయి. అమెరికాతో మన వాణిజ్య లోటు బాగా పెరుగుతుంది. విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఫలితంగా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ బలహీనపడుతుంది. ద్రవ్యోల్బణం కూడా బాగా పెరుగుతుంది. కొత్త మార్కెట్ల కోసం అన్వేషణ జరుగుతుంది. అయితే అందుకు కొంత సమయం పడుతుంది. ఎందుకంటే సుంకాల కారణంగా నష్టపోయే ఇతర దేశాలు కూడా నూతన మార్కెట్ల అన్వేషణలో పడతాయి. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమే మంటే ప్రపంచ వాణిజ్యానికి ఎదురవుతున్న అడ్డంకుల కారణంగా ఇతర మార్కెట్లకు జరిపే ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. ఎగుమతులపై అధిక ప్రభావం పడితే ఆర్థిక వ్యవస్థ మందగిస్తుంది. ప్రైవేటు పెట్టుబడులు బలహీనంగా ఉన్నందున వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. జీఎస్టీ రేట్లను కుదించడం వల్ల ధరలు తగ్గుతాయని, డిమాండ్ పెరుగుతుందని, ఫలితంగా వినియోగమూ పెరుగుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

### ఇదేమి పండుగ ?

జీఎస్టీ రేట్ల కుదింపుతో ప్రజల రోజువారీ వినియోగ వస్తువుల ధరలు తగ్గుతాయని, తద్వారా వాటిపై కుటుంబాలు చేస్తున్న వ్యయం తగ్గిపోతుందని ప్రభుత్వం అంటోంది. ప్రజలు చేసే ఈ పొదుపునే మోడీ 'బచత్ ఉత్సవ్' (పొదుపు పండుగ) అంటున్నారు. జీఎస్టీ రేట్లను తగ్గించడం వల్ల రూ.48,000 కోట్ల ఆదాయాన్ని కోల్పోతామని (2023-24 డేటా ఆధారంగా) ప్రభుత్వం అంచనా వేసింది. అంటే ఇది వినియోగదారులు చెల్లించాల్సిన తక్కువ పన్ను పరిమాణం. ఇది ఓ వ్యక్తికి సంవత్సరానికి రూ.331 లేదా అతని వినియోగంలో 0.23 శాతంతో సమానం. కొన్ని వస్తువులపై పన్ను ఆదాయంలో పెరుగుదలను పరిగణనలోకి తీసుకోకపోయినప్పటికీ ఏడాదికి చేసే పన్ను ఆదా దీనికి మూడు రెట్లు లేదా 0.7 శాతంగా ఉండవచ్చు. అలాంటప్పుడు ఈ స్వల్ప పొదుపునే పండుగ అని ఎలా చెబుతారు? అది కూడా మొత్తం జీఎస్టీ తగ్గింపును వినియోగదారులకు అందించినప్పుడే సాధ్యపడుతుంది.

### వాస్తవ ప్రభావం ఇప్పుడే తెలియదు

వ్యాపారం చేసే వారు తమ లాభాల మార్జిన్లలో పన్ను తగ్గింపులను కూడా కలుపుకుంటారని గత అనుభవాలు చెబుతున్నాయి. ఒకవేళ పన్ను తగ్గింపు ద్వారా సమకూరే ఆదాయాన్ని కొన్ని నెలల తర్వాత వినియోగదారులకు అందజేసినప్పటికీ ఆ తర్వాత అది రివర్స్ కావచ్చు. రాబోయే పండుగల సీజన్‌లో అమ్మకాలు ఊపందుకుంటాయి. మరోవైపు పన్ను రేట్లు తగ్గడంతో కార్లు, టీవీలు, ఫ్రిడ్జ్‌ల కొనుగోళ్లు పెరుగుతున్నాయి. అయితే వినియోగంపై దీని వాస్తవ ప్రభావాన్ని చూడాలంటే కొన్ని నెలలు వేచి ఉండాల్సిందే. ఇక్కడ తెలుసుకోవాల్సిన మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే పన్ను వసూళ్లలో తగ్గుదల ధరల తగ్గుదలకు సమానం కాదు. ఉదాహరణకు కార్లనే తీసుకుందాం. వాటిపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. మరో మాటలో చెప్పాలంటే రూ.100 రూపాయల ఖరీదైన కారును గతంలో రూ.128కి అమ్మారు. ఇప్పుడు రూ.118కి విక్రయిస్తున్నారు. అంటే ధరలో తగ్గుదల 7.8 శాతం మాత్రమే.

### పొదుపు మరింత తగ్గవచ్చు

జీఎస్టీ రేట్ల కుదింపుతో కార్ల అమ్మకాలపై ప్రభుత్వానికి వచ్చే ఆదాయం 35.7 శాతం తగ్గుతుంది. కాబట్టి గతంలో వసూలు చేసిన మొత్తాన్ని ఇప్పుడు రాబట్టుకోవాలంటే కార్ల అమ్మకాలు 55.5 శాతం పెరగాల్సి ఉంటుంది. అయితే ఇది జరిగే పని కాదు కాబట్టి ప్రభుత్వ ఆదాయం పడిపోతుంది. ఆదాయం తగ్గితే కేంద్రం, రాష్ట్రాల ఆర్థిక లోటు పెరుగుతుంది. ప్రభుత్వం బడ్జెట్ స్థాయిలో లోటును కొనసాగించిన పక్షంలో ఖర్చుల్ని తగ్గించుకోవాలి. రాష్ట్రాలు తమ సామాజిక వ్యయంలో ఎక్కువ భాగం అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం వినియోగిస్తాయి. కాబట్టి ఈ వ్యయంలో రాష్ట్రాలు కోత పెడితే ఆ వర్గాలపై ప్రభావం పడుతుంది. అంటే జీఎస్టీ తగ్గింపు ద్వారా పొదుపు పెరగడం మాట అటుంచి అది మరింత తగ్గే ప్రమాదం ఉంది. జీఎస్టీ హేతుబద్ధీకరణతో రాష్ట్రాలు ప్రయోజనం పొందుతాయన్న ప్రధాని వాదనలో పస లేదని దీని ద్వారా అర్థమవుతోంది.

ఎవరి డబ్బు ఆదా అవుతుందంటేఔ కార్లు, ఫ్రిడ్జ్‌లు వంటి వాటిని అణగారిన వర్గాల ప్రజలు కొనలేరు. కాబట్టి ఇలాంటి విలాస వస్తువుల ధరలు తగ్గినంత మాత్రాన వారికి ఒరిగేదేమీ ఉండదు. ఈ వర్గాల వారు ఎక్కువగా అసంఘటిత రంగం ఉత్పత్తి చేసే వస్తువులను కొనుగోలు చేస్తారు. ఉదాహరణకు సంఘటిత రంగంలో తయారైన ప్యాక్డ్ రోటీలు, పిజ్జా బ్రెడ్ లేదా పరోటా లపై జీఎస్టీని కేంద్రం పూర్తిగా తొలగించింది. అయితే వీటిని అట్టడుగు వర్గాల వారు కొనుగోలు చేయరు. ఒకవేళ వారు రోటీలను కొనుగోలు చేసినా దాబాలు, హెూటళ్లలో కొంటారు. అక్కడ జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రభావం కన్పించదు. అసంఘటిత రంగం లో వస్తువులను ఉత్పత్తి చేసే వారు ఎక్కువగా జీఎస్టీ నికర పరిధికి వెలుపలే ఉంటారు. తగ్గిన జీఎస్టీ రేట్లు వారికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చవు. మరో మాటలో చెప్పాలంటే జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రయోజనాలు సంఘటిత రంగం నుంచి కొనుగోలు చేసిన వారికిఔ%ఎక్కువగా సంపన్న వర్గాలకు, దిగువ మధ్య తరగతి ప్రజలకే అందుతాయి.



### ప్రమాదంలో అసంఘటిత రంగం

సంఘటిత, అసంఘటిత రంగాలు ఉత్పత్తి చేస్తున్న వస్తువుల ధరల్లో వ్యత్యాసం తగ్గుతున్న కొద్దీ అసంఘటిత రంగం నుంచి వస్తువులను కొనుగోలు చేస్తున్న కొందరు వినియోగదారులు సంఘటిత రంగం నుంచి వచ్చే ప్యాకేజీ ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి ఇష్టపడతారు. ఇది ప్రమాదకరమైన పరిణామం. దీనివల్ల వారాంతపు మార్కెట్లలో జనం పలచగా కన్పిస్తారు. సంఘటిత రంగం ఉత్పత్తి చేసే వస్తువులకు డిమాండ్ మరింతగా పెరుగుతుంది.

వాస్తవానికి పెద్ద నోట్లను రద్దు చేసినప్పటి నుంచి, అలాగే జీఎస్టీ రేట్లను లోపభూయిష్టంగా నిర్ణయిం చినప్పటి నుంచి సంఘటిత రంగ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. అసంఘటిత రంగం వేగంగా క్షీణిస్తోంది. ఉపాధి దెబ్బతింటోంది. ఆదాయం పడిపోతోంది. డిమాండ్ తగ్గిపోతోంది. పేదల ఆదాయం కొంతమేర పెరిగినప్పటికీ వారు మధ్య తరగతి ప్రజల స్థాయికి చేరకపోవడంతో వారు నయా-మధ్య తరగతి జీవులుగానే మిగిలి పోతున్నారు. అసంఘటిత రంగం ఎక్కువగా వెనుక బడిన రాష్ట్రాల్లోనే కేంద్రీకృతమైంది. కాబట్టి జీఎస్టీని తగ్గించినప్పటికీ ఆ రంగం నష్టపోతుంది.



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు


ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660







# జనచిత్రం



## గుడిలేని దైవము మా బతుకమ్మ



ఆడపడుచులంత కూడి ఆడెదరు అందంగా
ఇలవేల్పుగా కొలిచి ఇంతులంత ఇష్టంగా
రంగు రంగు పూలతో రమ్యంగా పూలను
పేర్చంగా  బతుకమ్మ వెలుగొందె
దేదీప్యమానంగా ముద్ద బంతి పూలను
ముదముగా పేర్చంగా
గునుగు పూలను గుంభనంగా తీర్చంగా
తంగేడు పువ్వులను తలమానికమని
కొలవంగా తీరైన పూలతో తయారవ్వు
బతుకమ్మ గుడిలేని దైవానికి గుమ్మడి
పూలతో బతుకమ్మగా పేర్చేము భక్తిశ్రద్ధలతో
వనితలందరు చేరి వందనాలతో
ఆడిపాడేరు సాయంకాలన చప్పట్లతో
సత్తువిచ్చే ఫలహార సత్తుపిండులతో
సంప్రదాయము తెలిపే పల్లెపాటలతో
బతుకునిచ్చె అమ్మను బతకనివ్వమంటూ
కొలిచి మొక్కేరు కొంగుబంగారమంటూ
పూలనే పూజించె గొప్పపండుగ బతుకమ్మ
అందరొకటేనని చాటిచెప్పు బతుకమ్మ
ఆరోగ్యానికి దారులు వేయునది బతుకమ్మ



సకల సిరులలొసిగే మా తల్లి బతుకమ్మ



జక్కు కృష్ణమూర్తి గౌడ్



## కలిసొచ్చిన రిజర్వేషన్లు.. తల్లి సర్పంచ్, కొడుకు వార్డ్ మెంబర్‌గా ఏకగ్రీవం





తెలంగాణ : ఖమ్మం జిల్లా చింతకాని మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన ఒక కుటుంబానికి స్థానిక సంస్థల రిజర్వేషన్లు కలిసివచ్చాయి. గ్రామ సర్పంచ్ స్థానం ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో, ఆ గ్రామంలో ఉన్న ఏకైక ఎస్సీ మహిళా కుటుంబానికి చెందిన కాంపల్లి కోటమ్మ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కానుంది. అలాగే, నాలుగో వార్డ్ ఎస్సీ జనరల్‌కు కేటాయించడంతో ఆమె కొడుకు దావీద్ కూడా ఏకగ్రీవమయ్యే అవకాశాలున్నాయి. మరో వార్డ్ ఎస్సీకి రిజర్వ్ అయినా, కోటమ్మ కూతురు వయసు తక్కువగా ఉండటంతో ఆ స్థానం ఏడాది పాటు ఖాళీగా ఉండనుంది. ఈ రిజర్వేషన్లు కలిసిరావడంతో గ్రామస్తులు కోటమ్మ కుటుంబాన్ని అభినందిస్తున్నారు.

## కరీంనగర్: గ్రూప్-1, 2, 3, 4 ఫలితాల్లో సత్తా చాటిన కీర్తన

కరీంనగర్ జిల్లా కొండాపూర్కు చెందిన బింగి కీర్తన వైద్యురాలిగా పేదలకు సేవ చేయాలనే తన కలను స్వల్ప తేడాతో కోల్పోయినా, ప్రజాసేవకు మరో మార్గాన్ని ఎంచుకున్నారు. ప్రభుత్వాధికారిణి కావాలనే లక్ష్యంతో గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమై, గ్రూప్-4లో జూనియర్ అసిస్టెంట్గా, గ్రూప్-1లో ఎంపీడీవోగా, గ్రూప్-2లో ఎక్సైజ్ ఎస్సైగా, గ్రూప్-3లోనూ విజయం సాధించారు. వైద్యురాలిగా సేవ చేయలేకపోయినా, అధికారిణిగా ప్రజాసేవ చేస్తానని ఆమె తెలిపారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధించానని కీర్తన పేర్కొన్నారు.





తెలంగాణ అనగానే ఫీజు రీఎంబర్స్‌మెంట్ తో చదువిచ్చిన అమ్మాయిల ఏక్కువ శాతం ఉంటారు.. కానీ ఇంట్లో పెళ్లి ఈడు వచ్చిన అమ్మాయికి ఇంకా పెళ్లి చేయటం లేదని అటూ తల్లిదండ్రులు సతమతమవుతున్నారు.. ఏందుకంటే కళాశాల లో జరుగుతున్నా వింత విశేశాలు మాత్రం కాలేజీ యాజమాన్యన్ని అడిగి తెల్సుకోవాల్సిన పరిస్థితి ఇప్పుడు తల్లిదండ్రులకు ఆ అవకాశం ఉందని అటూ కాలేజీ సిబ్బంది.. కూడ సతమతమవుతున్నారు. ఎందుకంటే ఎవరికి చేప్పకుండా కాలేజీ నుంచి వేళ్లడం మల్ల తీరా కాలేజీ సమయానికి బస్సు స్టాండులోకి రావటం విశేషంగా బస్టాండ్ యాజమాన్యన్ని తల్లిదండ్రులు అడిగే అవకాశం ఉందని ఎందుకంటే ఇప్పుడు అధారంగా ఆధార్ అనుసంధానంతో ఇంట్లో నా ఇష్ట పూర్తిగా ఇంట్లో నుంచి వెళ్తు ఫ్రీబస్ సహాయంతో ఇంట్లోనుంచి వేళ్లడం.. ఫ్రీ బస్ పాస్ సహాయంతో కాలేజీలో రాకపోవటం... ఇవన్నీ తెలంగాణ తల్లికి భారం కావటంతో ఏం చేయాలన్న పరిస్థితి.. ఇదే సందర్భంలో అంటే ఇంట్లో గొడవల కారణం చేంత ఆకర్షన కు లోన్ అయి ఇంట్లో నుంచి అబ్బాయి అటూ అమ్మాయి బయటకు వేళ్లి స్నేహితుల సహాయంతో వేళ్లి ఎక్కడోనో దూరం ఉన్న చోట సంసారం చేస్తామన్న ఆలోచనతో ఏదో లాజ్జిలోకి వెళ్లి సంసార సాగరంలో మునిగి.. తీర మోజు తీరినగా ఇటూ అమ్మాయికి.. అటూ అబ్బాయికి సంసార చక్రం లో ఏం సాధించినట్లు ఆలోచన పడి తిర మూడు నెలలు విహరంతో ఏంజాయ్ చేస్తూ.. తీర కడుపులో నలుపు పడగానే అది కాస్తా అబ్బాయికి చెప్ప సరికి ఇద్దరి మధ్య గొడవలు రావాటంతో.. ఏం చేయలేని పరిస్థితిలో అమ్మాయి.. ఎందుకంటే నువ్వు నా ప్రాణం అని అబ్బాయి దగ్గరకు వేళ్లాగానే ససేమీరా అనడంతో ఎదైనా సూసైడ్ అక్ట్‌కు ఆలోచన రావటం లేదా.. మరో దారి లేక అబ్బాయితో సంసార చేసి తల్లిదండ్రులకు మనపై ఆశలు పెట్టుకుంటున్న నిరూపించాలన్న సంకల్పంతో ఉందామన్ను ఒక గుడ్డి నమ్మకంగా భావిస్తు.. టీనేజీలో ఆకర్షనకు లోన్ అయి ఇంట్లో నుంచి డబ్బులు లేదా.. ల్యాడ్ మార్క్ పెపర్స్ లేదా.. ఇక ఏమైనా తీసుకొచ్చి సంసార చేస్తామని అలా చేస్తారు.. కానీ అబ్బాయి మాత్రం ఏట్లా ఇంట్లో నుంచి తీసుకచ్చావో అలానే తీసుకోని వేళ్లు లేకపోతే నీ అస్తి కోసం లవ్ అనే కొణంలో పడ్డాన అని అనగానే అమ్మాయి ఏం ఆలోచన లేకుండా మంకు వేశం వేసి.. నా ఆలోచన ప్రకారం నేను తిరిగి అమ్మ వాళ్ల ఇంటికి వెళ్తాను.. ఈ పొట్ట వచ్చిందంటే ఏంలేదు.. హస్పటల్ కు వెళ్లి పొట్ట కరిగించుకొని ఇంట్లోకి వెళ్తాను అని అమ్మాయి అన్న మాటల్లో..అప్పుడు అబ్బాయి ఏం చూసి వచ్చావే నాదగ్గరకు లైంగిక దారికి వచ్చి అటూ తల్లిదండ్రులను, మల్ల నా విలువను రేపు ఎక్కడ మొఖం పెట్టుకువన్నే అంటూ అబ్బాయి సూసైడ్ అట్మ్ంట్ చేసుకుని.. అప్పుడు అమ్మాయి వేరే దారి లేక పొట్టలో కడపు కోత కోసం హాస్పటల్‌కు వెళ్లి కడుపు కొత వెళ్లి కడుపు కొత మాత్రలు మింగి, నంగి కి మంగికి తెలియనట్లు ఇంట్లో మోగ వేశాం వేసి ఇంట్లో కి వెళ్తురు..లేకపోతే టైం అయిపోయింది అమ్మ ఏం చేయలేం పిండం బయటకు ముదిరింది అనడంతో దిక్కులేని పరిస్థితిలో సిజరియన్‌తో సహాయంతో పిండాన్ని తీపిస్తారు..

మొక్క అయి వంగనిదే.. చెట్టయోపోదు కదా..

తెలంగాణలో కడుపు కొత అగ్రస్థానానికిరావటం పోరాపాటు మాత్రం తల్లిదండ్రులదే బాధ్యత లేని విధంగా వ్యవహరించటం పట్ల పిల్లలు టీనేజీలో ఆకర్షనలకు లోన్ అవ్వటం ఏం సాధించారని పిల్లలకు అన్ని విషయాల్లో పిల్లలకు విడిచి వెళ్లి మీరు బాధ్యత గా డ్యూటిలు చేయడం మీరే ఒక్కసారి ఆలోచించి చిన్న చిన్న గ్రామల్లో పిల్లలకు వివాహం ఎలా చేస్తారో తెల్సుకొని పరిణయం పరిచయం చేసి వారి ఎదో విధంగా బతుకాలని నచ్చజెప్పిలాని మీ విలువ నిచ్చే జనసైన్యం పత్రిక మీరే కానుక ఇవ్వండి.. అన్న మొఖంలో ఆనందం కూడిన ఉత్సహం ఉంటాడే అన్నలు వారి ఇంట్లో అయిన బయట పరిస్థితిని గమనిచ్చి వారి కుటుంబాల పరిస్థితిని బట్టి వారు పండుగలకు దూరంగా ఉంటున్నారు కదా.. మీరే ఆలోచించాలాని పాఠకులరా మా జివితలు మాత్రం రోడ్డన పడెసిన ఇస్త్రార్ఆకులాగా ఉండటం గమనార్హం.. ప్రతి సారి పాఠకులకు ఏదో ఇస్తు అందరిని ముందడుగు వేయిస్తున్నారు.. మీరే ఆలోచన చేయండి ఒ పాఠకుడా..

## భూమాత బరువును మోస్తే..

# తల్లి కడుపు కోత ను చూస్తోంది



తెలంగాణ జనసైన్యం : గర్భం దాల్చడం ఓ మధుర అనుభూతి. మాతృత్వం ఓ దేవుడిచ్చిన వరం. సహజ ప్రసవం ఓ అద్భుత అదృష్టం. సహజ ప్రసవంతో మాతాశిశు ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయి. అన్నీ తెలిసిన నడవంత్రపు నరులు తీరొక్క ఆలోచన చేస్తున్నారు. పిల్లల్ని కనడం భూమిని మోసినంత భారం అవుతున్నది. పిల్లల పెంపకంలో బాధ్యతలు బాధలతో కూడినవే అంటూ విపరీత ఆలోచనలు చేస్తున్నాం. కుటుంబ నియంత్రణ బహుళ ప్రచార దీవెనలతో 'వన్ ఆర్ నన్' నినాదాన్ని నిజం చేస్తున్నాం. సహజ ప్రసవంలో ప్రసవ వేదన పడలేమంటూ, మంచి ముహూర్తాలు చూసి ఆయా సమయాలకు ఆపరేషన్ ద్వారా అవాంఛనీయ కృత్రిమ ప్రసవాలకు మొగ్గు చూపుతున్నాం. సుముహూర్తాలను చూసుకొని కడుపు కోతలు, అధిక బిల్లల వసూలుకు ప్రైవేట్ ఆసుపత్రులు పాటిస్తున్న అనైతిక ఆచారాలు, పూర్తి అవగాహన లేకపోవడం లాంటి పలు కారణాలతో క్రమంగా సహజ ప్రసవాలు తగ్గుతూ సిజేరియన్ ఆపరేషన్లు పలు రెట్లు పెరుగుతున్నాయి. ఆధునిక ప్రసవాల్లో సహజ ప్రసవాలు అరుదై పోతున్నాయి. మాతాశిశు ఆరోగ్యాలను గాలికి వదిలేస్తున్నాం.

ప్రపంచ స్థాయిలో నేడు సిజేరియన్ ప్రసవాలు 21 శాతం జరుగుతుండగా, ఇవి 2030 నాటికి 28 శాతానికి పెరగవచ్చని కూడా అంచనా వేస్తున్నారు. భారత్‌లో 2016లో 17.2 శాతం ప్రసవాలు సిజేరియన్ ఆపరేషన్ ద్వారా జరుగగా, 2021లో అది 21.5 శాతానికి పెరగడం గమనించారు. 2021లో ప్రైవేట ఆసుపత్రి ప్రసవాల్లో ఏకంగా 47.4 శాతం ప్రసవాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో 14 శాతం ప్రసవాలు సిజేరియన్ ఆపరేషన్ల ద్వారా జరిగినట్లు లాంసెట్ దేశవ్యాప్త విస్తృత అధ్యయనాల ద్వారా తెలుస్తున్నది. 'ప్రపంచ ఆరోగ్య సంస్థ' సూచనల ప్రకారం కేవలం 15 శాతం కన్న తక్కువగా కావలసిన సిజేరియన్ ప్రసవాలు నేడు భారతదేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అత్యధిక శాతం నమోదు కావడం విచారకరం.



**దేశంలో సిజేరియన్ ప్రసవాలు అత్యధికంగా తెలంగాణ రాష్ట్రంలో 60.7 శాతం వరకు జరుగుతున్నాయని, అతి తక్కువ సిజేరియన్ ప్రసవాలు నాగాలాండ్‌లో 5.2 శాతం మాత్రమే జరుగుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో అధికంగా తమిళనాడులో 44.9 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 42.4 శాతంగా సిజేరియన్ ప్రసవాలు నమోదు అయ్యాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో మేఘాలయాలో 8.2 శాతం, బీహార్‌లో 9.7 శాతం మాత్రమే సిజేరియన్ ప్రసవాలు జరుగుతున్నాయి. పేదలతో పోల్చితే ధనిక వర్గాల్లో ఐదు రెట్లు అధికంగా సిజేరియన్ ప్రసవాలు జరుగుతున్నట్లు స్పష్టం అవుతున్నది. సహజ ప్రసావాలకు వైద్యులు, వైద్య సిబ్బంది ఎక్కువ సమయం, శ్రమ కేటాయించాల్సి వస్తున్నది. సిజేరియన్ ఆపరేషన్ ప్రసవాలు కేవలం గంటలో పూర్తి కావడంతో వైద్యులకు, ప్రసవించిన తల్లులకు శ్రమ తగ్గుతోంది. ప్రసవ సమయంలో మాతాశిశు ఆరోగ్యానికి ప్రమాదం కావచ్చని భావించినపుడు మాత్రమే సిజేరియన్ ప్రసవాలను ఆశ్రయించాలి. సహజ ప్రకృతి ప్రసవాలకు అవకాశం ఉన్నప్పటికీ సిజేరియన్ ప్రసవాలను ఆశ్రయించడం తల్లి బిడ్డలకు ఆరోగ్యకరం కాదు. సహజ ప్రసవాలతో శిశువులపై మాతృత్వ అనుభూతులు తియ్యగా ఉంటుంది. మన సౌలభ్యం కోసం జరిగే సిజేరియన్ కృత్రిమ ప్రసవాలతో తల్లుల మానసిక తృప్తి తరుగుతుంది. ప్రకృతి నియామకాలకు విరుద్ధంగా వేసే ప్రతి అడుగు అనర్థానికి దారి తీస్తుందని గమనించి సహజ ప్రసవాలకు పట్టం కడదాం, మాతాశిశు ఆయురారోగ్యాలను పొందుదాం. డాక్టర్ మధుసూదన్ రెడ్డి బుర్ర**



# మాస్టర్స్ బ్యాడ్మింటన్ కోచింగ్ అకాడమీ

అడ్మిషన్లు ప్రారంభమైనవి

9246966660

కరీంనగర్ లోని డా. బీఆర్ అంబెడ్కర్ స్టేడియంలో గల ఇండోర్ స్టేడియంలో మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ లో శిక్షణ ఇవ్వబడును .బ్యాడ్మింటన్ శిక్షణ కోసం అడ్మిషన్లు ప్రారంభం అయినవి. విశాలమైన ఇండోర్ స్టేడియం, ఆధునిక వసతులు మరియు బాడ్మింటన్ రంగం లో నిపుణులైన కోచ్ లచే కోచింగ్ ఇవ్వబడును. బాలురులకు మరియు బాలికలకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వబడును.

ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే పేద విద్యార్థులకి ఫీజులో 50% రాయితీ తో పాటు శిక్షణ ఇవ్వబడును, ప్రైవేట్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకి పాఠశాల తరుపున వచ్చిన వారికి ఫీజు లో 20% రాయితీ ఇవ్వబడును. శిక్షణ కాలం 3 నెలలు, అనంతరం బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించబడును. అందులో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతి తో పాటు మెడల్స్ , సర్టిఫికెట్ ఇవ్వబడును. గృహిణులకు ప్రత్యేకంగా బ్యాడ్మింటన్ లో ప్రోత్సహించేందుకు అడ్మిషన్ నెలవారి ఫీజులో 20% రాయితీ, సీనియర్ సిటిజెన్ల కోసం బ్యాడ్మింటన్ లో ఉత్సాహం ఉన్నవారికి అడ్మిషన్ నెలవారి ఫీజులో 30% రాయితీ ఇవ్వబడును. ముందస్తుగా అడ్మిషన్ తీసుకున్న వారికి రాయితీతో పాటు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

సమయం : ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 10 గంటల వరకు.



ఒక గంటకు-కేవలం రూ: 300 /- చొప్పున ఒక కోర్టు ఆటకు ఇవ్వబడును



Madasu Srujanadevi
Makeup Artist



Cell: 8297777700
Regd.no: 945/2015



# శ్రీ శుభమస్తు




## మ్యారేజ్ బ్యూరో

(పరిచయం మావంతు - పరిశీలన మీవంతు)

అన్ని కులాల వారికి సంబంధాలు కుదుర్చబడును.

వివాహాది శుభకార్యాములకు మేకప్ చేయుబడును.





# "స్థానిక" సమరానికి బీజేపీ సై....

## స్థానిక నగారా నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు...

**జనసైన్యం సిటి**

స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి బీజేపీ సిద్ధంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. "నాకు రాజకీయ జన్మనిచ్చిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల కోసం, కాషాయ జెండాను నమ్ముకున్న నా కార్యకర్తలను గెలిపించడం కోసం ఢిల్లీ ఎన్నికల్లోనే కాదు... గల్లీ ఎన్నికల్లోనూ కొట్లాడేందుకు నేను సిద్ధం. స్థానిక సమరంలో ఈసారి బీజేపీ కొత్త చరిత్రను లిఖించబోతోంది. కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలపై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం" అని స్పష్టం చేశారు. ఆసియా కప్, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లలో ఇండియా ఘన విజయం సాధించినట్లుగానే రేపు జరగబోయే కరీంనగర్ పల్లె లీగ్ (కేపీఎల్ లీగ్), సిరిసిల్ల పల్లె లీగ్ (ఎస్పీఎల్) స్థానిక పోటీల్లోనూ బీజేపీ అభ్యర్థుల గెలుపు తథ్యమన్నారు. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి పనిచేస్తున్న నిఖార్సైన బీజేపీ కార్యకర్తలకే ఈసారి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో టిక్కెట్లు ఇస్తామని ప్రకటించారు. టిక్కెట్లు ఇవ్వడంతోపాటు గెలిపించుకుని కాషాయ కార్యకర్తల నుదుటిన విజయ తిలకం దిద్దుతామని తెలిపారు. ఈరోజు స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఏమన్నారంటే...

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన స్వాగతిస్తున్నాం. నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనా వైఫల్యాలవల్ల స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యమైనయ్. గత బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలకు నిధులివ్వకపోవడమే కాక అభివృద్ధి పేరుతో నాటి సర్పంచులు చేసిన పనులకు కూడా బిల్లులివ్వకుండా వేధించింది. కేంద్రం నుండి వచ్చిన నిధులను సైతం దారి మళ్లించింది. కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసల్లేవంటూ స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా ఈ పార్టీ చేతులెత్తేసింది. దేశ చరిత్రలో 22 నెలలుగా పంచాయతీలకు నయాపైసా విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలంగాణ మాత్రమే. పంచాయతీ సిబ్బంది జీతాలివ్వడం లేదు. ట్రాక్టర్లకు డీజిల్ పైసలు కూడా ఇయ్యడం లేదు. పంచాయతీల్లో అంతో ఇంతో అభివృద్ధి చెందుతోందంటే ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వమే కారణం. ఏటా క్రమం తప్పకుండా పంచాయతీలకు ఠంచన్ గా నిధులను ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమే. జాతీయ ఉపాధి హామీ పథకం మొదలు సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్(సీఆర్ఐఎఫ్), ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన దాకా ఈరోజు గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో చేస్తున్నవే. స్థానిక సంస్థల పాలక మండళ్ల గడువు ముగిసి రెండేళ్లు కావొస్తున్నా కాంగ్రెస్ పాలకులు ఎన్నికలను నిర్వహించకపోవడంవల్ల రాజ్యాంగం ప్రకారం కేంద్రం నుండి వచ్చే నిధులు కూడా ఆగిపోయాయి. దీనికి ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే కారణం. కేంద్రం నుండి నిధులు ఆగిపోవడంతో మళ్లీ ఎన్నికలు నిర్వహించి ఆ నిధులు తెచ్చుకోవాలనుకుంటున్నారే తప్ప స్థానిక ఎన్నికలు నిర్వహించి గ్రామాలను, మండలాలను అభివృద్ధి చేసుకుందామనే ఆసక్తి కాంగ్రెస్ పాలకులకు లేనే లేదు.

ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ చేసిన మోసాలను ఇంటింటికీ తీసుకెళ్లి ఎండగడతాం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని పల్లెపల్లెకూ వివరిస్తాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ చేసిన పాపాలను సైతం వివరించి ప్రజల ముందు దోషులుగా నిలబెడతాం. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మాయ మాటలు నమ్మి గెలిపిస్తే ఈసారి ఊరు వల్లకాడు అవుతుందనే వాస్తవాన్ని ప్రజల ముందుంచుతాం. అదే సమయంలో గ్రామ పంచాయతీలకు మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోపాటు ఆ నిధులవల్ల జరిగిన అభివృద్ధిని సైతం ఇంటింటికీ వివరిస్తాం. ఢిల్లీలోనే కాదు....ఈసారి జరగబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గల్లీ గల్లీలోనూ కాషాయ జెండా ఎగరేస్తాం. అత్యధిక మండల





పరిషత్ పీఠాలతోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలను సైతం కైవసం చేసి ఈ కొత్త చరిత్రను లిఖించబోతున్నాం. బీజేపీ పక్షాన నిలబడే అభ్యర్థులను ఆశీర్వదించి అక్కున చేర్చుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు విజప్తి చేస్తున్నా...

ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలకు నేను చెప్పేదొక్కటే. ఈ ఎన్నికల్లో గెలిచే అవకాశమున్న నాయకులకు మాత్రమే టిక్కెట్లు ఇస్తాం. అభ్యర్థుల ఎంపిక కోసం ఇప్పటికే సర్వే టీంలు ఒక దఫా సర్వే పూర్తి చేశాయి. రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో నిన్నటి నుండి సర్వే టీంలు రంగంలోకి దిగాయి. అభ్యర్థుల ఎంపిక విషయంలో పైరవీలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తాం. గెలుపే గీటురాయిగా భావించి టిక్కెట్లు ఇస్తాం. పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేస్తున్న నాయకులు కొన్ని చోట్ల గెలిచే అవకాశం లేకపోయినా, రిజర్వేషన్ల మూలంగా టిక్కెట్లు రాకపోయినా నిరాశ చెందవద్దు. వారికి పార్టీలో, ఇతరత్రా పదవుల్లో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తాం. అంతిమంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి అత్యధిక స్థానాలు సాధించి కాషాయ జెండా సత్తాను చాటాలని కోరుతున్నా...

## రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో
## ప్రభుత్వ హాస్పిటల్ లో ఉచిత గుండె వ్యాధి శిబిరం విజయవంతం..

**జనసైన్యం సిటి**



సెప్టెంబర్ 29, ప్రపంచ గుండె దినోత్సవం పురస్కరించుకొని. కరీంనగర్ రెనే హాస్పిటల్ గుండె వ్యాధుల విభాగం వారి ఆధ్వర్యంలో ఈరోజు అనగా సెప్టెంబర్ 29 2025 రోజున ఉచిత గుండె వైద్య శిబిరం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరానికి ప్రజల వద్ద నుండి అనూహ్య స్పందన లభించింది. గుండె జబ్బులతో ఇబ్బంది పడుతున్న సుమారు 250 మంది పెద్దలు మరియు పిల్లలు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ దినకర్ తాటిమట్ల, రోబోటిక్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ సిరిపురపు రవికుమార్, చిన్న పిల్లల గుండె వైద్యులు డాక్టర్ రాజా విజేందర్ రెడ్డి లు ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సంబంధిత పరీక్షలు నిర్వహించి, గుండె జబ్బులు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి అందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి శిబిరానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ శ్రీమతి పమేలా సత్పతి, (%×ూూ%) ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించగా, ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్
డాక్టర్ జి వీరారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ నవీన లు విశిష్ట అతిధులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న రెనే హాస్పిటల్ గుండె వైద్యులను జిల్లా కలెక్టర్ గారు ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ ఇలాంటి ఒక మంచి సేవా కార్యక్రమం నిర్వహించడానికి అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి గారికి, కరీంనగర్ జిల్లా సివిల్ హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ జి వీరారెడ్డి గారికి, మరియు డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ గారికి. గారికి ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తు లో ప్రభుత్వం చేసే ఇలాంటి వైద్య సేవా కార్యక్రమాల్లో తప్పకుండా రెనే వైద్య సంస్థలు తమవంతు సహకారం అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్ర చారి, నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ అభిలాష్ రెడ్డి, శాతవాహన లయన్స్ క్లబ్ నాయకులు కెప్టెన్ డా.బుర్ర మధుసూదన్ రెడ్డి, ఇనుగుర్తి రమేష్, వడకపురం జగదీశ్వరా చారి, తిరుపతి రెడ్డి, %ూుఖ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి హ్యాండ్బాల్ పోటీలలో బాలికలు బంగారు పథకం
## బాలురు రాజత పతాకం సాధించిన కరీంనగర్ క్రీడాకారులు

ఈనెల 26 నుండి 29 వరకు తెలంగాణ లోని హైదరాబాద్ జిల్లాలో నిజాం కాలేజ్ గ్రౌండ్ ల జరిగిన 17వ మినీ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ %ఎఖీ×% పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి %=% నిఖిల్ రాజ్ ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ స్కూల్ కాటారం,%ూ%.లాస్య పటేల్ పారమిత విద్యాసంస్థల నుండి అత్యంత ప్రతిభ కనబర్చి తెలంగాణ బాలికల జట్టు గోల్డ్ మెడల్ బాలుర జట్టు సిల్వర్ మెడల్ పొందడం జరిగింది అని.తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్యామల పవన్ కుమార్ గారు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర రావు గారు బసర వేణి లక్ష్మణ్ తెలిపారు ఇట్టి విజయం పట్ల డి వై ఎస్ ఓ శ్రీనివాస్ గౌడ్ గారు గారు ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాందెల్లి మహిపాల్ గారు జనార్ధన్ గారు, పేట సంఘం అధ్యక్షులు/కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, %SGFI% కార్యదర్శి వేణు కుమార్,ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కాసర్ల ఆనంద్ కుమార్ రమణ రావు ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి నమిలికొండ ప్రభాకర్ కోచ్ మూల వెంకటేష్ ఉమ్మడి జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ సభ్యులు మరియు సీనియర్ క్రీడాకారులు హర్షం వక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

**జనసైన్యం సిటి**











# రిపోర్టర్లు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుపడుతున్న జనసైన్యం దినపత్రికల్లో పనిచేసెందుకు ఈ సెంటర్లల్లో విలేఖర్లు కావలెను. ఆసక్తి కలవారు.

ఈ క్రింది నెంబరుకు సంప్రదించండి. 9000990660

కరీంనగర్‌బ్యూరో, కరీంనగర్ ప్రతినిధి, హుస్నాబాద్, కరీంనగర్, కరీంనగర్ సిటి, కరీంనగర్ కార్పోరేషన్ , కలెక్టరెట్ కరీంనగర్, కల్చరల్ కరీంనగర్, టవర్ సర్కిల్ కరీంనగర్, కరీంనగర్ క్రీడా ప్రతినిధి సైదపూర్, తిమ్మాపూర్, కోత్తపల్లి, శంకరపట్నం, మనకోండూర్, కరీంనగర్ రూరల్, రామడుగు, గంగాధర, చోప్పదండి, హుజురాబాద్, జమ్మికుంట, ఎల్కతుర్తి, ఇల్లందకుంట, వీణవంక, చిగురుమామిడి, బెజ్జంకి, గన్నేర్‌వరం, హుస్నాబాద్, ముల్కానూర్, పెద్దపల్లి, ఓదెల, ఎలిగేడు రామగుండం, గోధవరిఖని, సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్, ధర్మారం, మంథిని, కాటారం, కాళేశ్వరం, మహదేవ్‌పూర్, జూలపల్లి, జగిత్యాల, కోడిమ్యాల, మల్యాల, కోండగట్టు, కోరుట్ల, మోట్టుపల్లి, ఇబ్రహింపట్నం, మల్లాపూర్, సిరిసిల్ల, వెములవాడ, సిరిసిల రూరల్, కొనరావుపేట, చందుర్తి, , కథలాపూర్, ఇల్లంతకుంట ఎల్లారెడ్డి పేట





# జనసైన్యం బతుకమ్మతో సెల్ఫీ ఫోటో కాంటెస్ట్




# జనసైన్యం బతుకమ్మతో సెల్ఫీ ఫోటో కాంటెస్ట్















# జనసైన్యం బతుకమ్మతో సెల్ఫీ ఫోటో కాంటెస్ట్


























# జనసైన్యం బతుకమ్మతో సెల్ఫీ ఫోటో కాంటెస్ట్

















# జనసైన్యం బతుకమ్మతో సెల్ఫీ ఫోటో కాంటెస్ట్










# రాంలీల ఉత్సవ కరపత్రం ఆవిష్కరణ



విజయదశమిని పురస్కరించుకొని చొప్పదండి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 2న రాంలీల నిర్వహించేందుకై సన్నాహక సమావేశం నిర్వహించి, అనంతరం కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా రాంలీలా ఉత్సవ సమితి కన్వీనర్ కటుకం మహేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు %ణతీ%.వడ్లూరి ఆంజనేయ రాజు గారు మరియు ముఖ్య అతిథులుగా ప్రముఖ సంగీత దర్శకులు హనుమాన్, మిరాయి సినిమాల ఫేమ్ గౌర హరి గారు, రామబాణం సంధించడానికై సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి గారు విచ్చేస్తున్నట్లు అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, కో-కన్వీనర్లు మోలుమూరి రమేష్, బత్తిని ప్రశాంత్, గుండేటి శివశంకర్, మంచికట్ల మల్లేష్, చిలుకునూరి మహేష్ నాయకులు గుర్రం ఇంద్రసేనా రెడ్డి, ఇప్పనపెల్లి సాంబయ్య, మోగిలి మహేష్, సారయ్య, కిట్టు గౌడ్, చెట్ల రాంకిషన్, కొక్కుల కనకయ్య, గుర్రం ఆనంద రెడ్డి, రవీందర్ రెడ్డి, ఉడుత శంకరయ్య, వడ్లూరి సుధాకర్, సంగ నరేష్, దండే రవీందర్, మహేష్, అనుమండ్ల సత్యం, చల్ల అనూష్, పొన్నాల తిరుపతి, గుండేటి వెంకటరమణ, జిట్ట కుమార్, గుర్రం సమర్, అనుకారి సాయికృష్ణ, తాడూరి రామకృష్ణ శివ కృష్ణ, అర్ధవెల్లి శ్రీనివాస్, జాగిరి రాజేందర్, సిరిపురం శ్రీనివాస్, అజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా నరహరి సత్యనారాయణ రెడ్డి



నరహరి సత్యనారాయణ రెడ్డి ప్రధానోపాధ్యాయులు గారికి తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా జెఇటి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు - 2025 ప్రధానోత్సవం కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శ్రీనగర్ కాలనీ, కరీంనగర్ లో పనిచేసి గత జూన్-2025 మాసంలో రిటైర్డ్ అయిన శ్రీ నరహరి సత్యనారాయణ రెడ్డి ప్రధానోపాధ్యాయులు (యల్.యఫ్.యల్) గారికి నేడు తెలంగాణ రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా జెఇటి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు - 2025 లభించింది.

ఈ అవార్డును జతధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ హైదరాబాద్ వారు నేడు అనగా 29-09-2025 సోమవారం రోజున ఉదయం 11.00 గంటలకు హరిహర కళా భవన్ సికింద్రాబాద్, హైదరాబాద్ యందు రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా గుర్తించి ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ ఆంథోనీ అనిష్., ఐఏయఫ్
టి హబ్ సి.ఓ.ఓ , వింగ్ కమాండర్ గారు మరియు బి.అరుణ్ కుమార్ జతధర డైరెక్టర్ చేతుల మీదుగా జెఇటి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు -2025 తో పాటు రు.5000.00 నగదు పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.

ఉత్తమ బోధన, సృజనాత్మక , ఆవిష్కరణలు, విద్యార్థుల, పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం ఎనలేని కృషి చేసిన సందర్భంగా వీరిని తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా గుర్తించి ఈ అవార్డును అందజేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మకమైన జెఇటి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు - 2025 నాకు రావడం చాలా సంతోషకరమైన విషయం అని నరహరి సత్యనారాయణ రెడ్డి గారు తెలిపారు.

ఈ అవార్డును అందించిన శుభ సందర్భంగా జతధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ హైదరాబాద్
వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.

నరహరి సత్యనారాయణ రెడ్డి తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా జెఇటి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు-2025 నేడు అందుకోవడం పట్ల పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాలనీ వాసులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు వీరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు.



## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఓదెలు కుమార్ ఎంపిక.

**కరీంనగర్ జనసైన్యం**

జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ అందించనున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందుర్తి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు బి ఓదెల కుమార్ ఎంపికయ్యాడు. పాఠశాలలో ఆయన విద్యార్థులను సైన్స్ పట్ల ఆకర్షించే విధంగా పాఠ్యాంశాలను కృత్యాల ద్వారా, ప్రయోగాల ద్వారా, లో కాస్ట్ బి నో కాస్ట్ ద్వారా నేర్పించడం తో ఈ అవార్డుకు ఓదెలు కుమార్ ను ఎంపిక చేశారు. హైదరాబాదులోని హరిహర కళాభవన్ లో



సోమవారం జెట్ చైర్మన్ అవార్డును ఓదెలు కుమార్ కు అందించి సన్మానించనున్నారు. అవార్డు నందుకోనున్న ఆయనను జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య, అశోక్ రెడ్డి, మిల్కురి శ్రీనివాస్, సైన్స్ అధికారీ జైపాల్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పావని, ఇందుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ జయప్రద, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు



## కలెక్టర్ పమేలా సత్పతి

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ లోకల్ బాడీ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

సోమవారం రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని ఎన్నికల షెడ్యూల్ వివరాలను ప్రకటించడంతో కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, ఆర్డీవోలు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ.. రెండు విడతల్లో గ్రామపంచాయతీ (సర్పంచ్ వార్డు సభ్యులు)ఎన్నికలు మొత్తం ఐదు విడతల్లో నిర్వహించనున్నారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై నవంబర్ 11 వరకు పూర్తి కానుందని వివరించారు ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో జిల్లాలో తక్షణం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు

**విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి..**

ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని.. అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే ఎన్నికలకు సంబందించిన శిక్షణ సిబ్బందికి ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్ఓ బి. వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, డీపీఓ జగదీష్, జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్, కలెక్టరేట్ ఏవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# జనసైన్యం బతుకమ్మతో సెల్ఫీ ఫోటో కాంటెస్ట్












# జనసైన్యం బతుకమ్మతో సెల్ఫీ ఫోటో కాంటెస్ట్















# జనసైన్యం బతుకమ్మతో సెల్ఫీ ఫోటో కాంటెస్ట్















# గర్రెపల్లిలో శివుడి విగ్రహావిష్కరణ

సుల్తానాబాద్ జనసైన్యం

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామ చెరువు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శివుడి విగ్రహాన్ని సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆవిష్కరించారు. గర్రెపల్లి చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. నిర్వాహకుడు కన్న రమేష్ ను అభినందించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ కల్లెపల్లి జాని, గర్రెపల్లి మాజీ సర్పంచ్‌లు పడాల అజయ్, గర్రెపల్లి సత్యనారాయణరావు, మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం, మాజీ సింగిల్‌విండో చైర్మన్ వీరగోని రమేష్‌గౌడ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కన్న అశోక్‌గౌడ్, గ్రామస్థులు మాదాసు వెంకన్న పటేల్, దేవరాజు నందకిషోర్, ఆది వెంకట రమణారావు, కన్న కిషన్, కొక్కుల శ్రీనివాస్, అల్లం తిరుపతి, ఆది కోటేశ్వర్‌రావు,కన్న కొమురెల్లి, మాదాసు రమేష్‌రావు, కొమురవెల్లి చక్రధర్, విశ్రాంత అదనపు కలెక్టర్ సమిండ్ల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.













# జనసైన్యం బతుకమ్మతో సెల్ఫీ ఫోటో కాంటెస్ట్
















# జనసైన్యం బతుకమ్మతో సెల్ఫీ ఫోటో కాంటెస్ట్కు















